మేయర్ ఓటు తొలగింపు..!

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మేయర్
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : రామయ్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నగర ప్రథమ పౌరుడైన మేయర్ బివై.రామయ్య ఓటు హక్కు ఓటర్ జాబితాలో నుండి తొలగించడం పట్ల చర్చనియాంశమైంది. తన ఓటు హక్కును తొలగించడం పట్ల నగర మేయర్ బివై.రామయ్య ఓటర్ నమోదు అధికారులపై మండిపడ్డారు. హుటాహుటిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కలిసి ఓటు హక్కు తొలగింపుపై ఫిర్యాదు చేశారు. తన ఓటు హక్కును తొలగించిన వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ ఈ విషయంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ 2021 మార్చిలో కర్నూలు నగర పాలక సంస్థ ఎన్నికల్లో కార్పొరేటరుగా, మేయరుగా ఎన్నికై, ఒక నగరానికి ప్రథమ పౌరుడిగా ఉన్న తన ఓటరు కార్డే జాబితాలో తొలగించటం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. తనకే ఇలా చేదు అనుభవం ఎదురైతే, క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తంచేశారు.

ఉత్తమ ఫలితాల సాధనలో...

ఆ పాఠశాల ప్రత్యేకం

- రెండుసార్లు రాష్ట్రస్థాయి అవార్డు - టెన్త్‌లో 100శాతం ఉత్తీర్ణత - మరింత మెరుగైన విద్యాబోధన - పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థలకు సవాల్ విసురుతూ ఈ విద్యా సంస్థల్లో జరుగుతున్న బోధనకు ఏమాత్రం తగ్గకుండా ఆ పాఠశాలలో విద్యాబోధన అందుతుంది. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాల రాష్ట్రంలో రెండుసార్లు ఉత్తమ పాఠశాలగా ఎంపికయింది. ఈ పాఠశాల ప్రతి ఏడాది టెన్త్ పరీక్ష ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు సవాల్ విసురుతుంది. కర్నూలు నగరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాలను గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్ బాలాజీ ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా మెరిట్ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసుకొని విద్యాబోధన అందిస్తున్నారు. ఇక్కడ విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు కూడా టాప్ లెవల్‌లో ఉన్న సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్ ఉపాధ్యాయులనే నియమించి ప్రత్యేక బోధనను అందిస్తున్నారు. ప్రతి ఏడాది ఈ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక అర్హత పరీక్షను నిర్వహిస్తారు. మెరిట్ సాధించిన విద్యార్థులను ఎంపిక చేసుకొని వారికి ఇక్కడ అడ్మిషన్ కల్పిస్తారు. విద్యార్థులకు నిరంతరం ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇస్తారు. టెన్త్ లో ప్రతి ఏడాది వందకు వందశాతం ఫలితాలను సాధిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో 54 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 500 మార్కులకు పైగా 43 మంది సాధించారు. సుశ్రుత 586 మార్కులు గౌతమ్ సాయి 580 సోఫియా 580 ముసాఫ్ 576 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారు. నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్షిప్ కూడా ఈ పాఠశాల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఎంపిక కావడం కూడా విశేషం. ఉత్తమ ఫలితాలు సాధించడంతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపల్ పాఠశాలగా ఎంపికైన పాఠశాలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తమ పురస్కారం అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో అవార్డు లభించడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సామెల్‌పాల్ పాఠశాల హెచ్‌ఎంను, టీచర్లను అభినందించారు.

ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న విజయలక్ష్మి

పాఠశాల తరగతులలో నిర్మాణాలపై దృష్టి పెట్టాలి

నగరంలోని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో ఈ పాఠశాలకు స్థలాన్ని కూడా మున్సిపల్ అధికారులు కేటాయించారు. ఈ స్థలంలో పాఠశాల తరగతి గదులు నిర్మాణాలకు రూ.రెండు కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం పాఠశాల తరగతి గదుల నిర్మాణం పనులు జరగడం లేదు. పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ అధికారులు కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి పాఠశాలకు అప్పగిస్తే వెంటనే తరగతి గదుల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే పాఠశాల తరగతుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే గుర్తింపు

- ఎల్.విజయలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే రాష్ట్రస్థాయిలో రెండుసార్లు తమ పాఠశాలకు అవార్డు వచ్చింది. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తమ విద్యార్థులు పోటీ పరీక్షలకు కూడా సన్నద్ధం అయ్యేలా ఇప్పటినుండే శిక్షణ కూడా ఇస్తున్నాం.

ఉరుకుందలో జన సందోహం

ఆలయ ప్రాంగణంలో వేచి ఉన్న భక్తులు

- శ్రావణ మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం జనసందోహమైంది. బుధవారం అమావాస్య, శ్రావణమాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి తరలిరావడంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా పాలకమండలి ఛైర్మన్ నాగరాజు గౌడ్, దేవాలయ సహాయ కమిషనర్ వాణి, దేవాలయ సిబ్బంది ఏర్పాట్లను కల్పించారు.

స్వామి వారి సన్నిధిలో సేవలకు సిద్ధం

శ్రావణమాసోత్సవాల్లో భక్తులకు సేవలు అందించడానికి పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. డీఎస్పీతో పాటు ఆరుగురు సిఐలు, 9 మంది ఎస్ఐలు, 150 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు క్షేత్రానికి ఇరువైపులా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భక్తులు కూడా సిబ్బందికి సహకరించాలని కోరారు.

త్వరగా హెచ్‌ఆర్‌సి నిర్మాణ పనులు పూర్తి

- స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ పిఎస్‌ప్రద్యుమ్న

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బళ్లారి చౌరస్తా రాగమయూరి సంస్థ వారు నిర్మిస్తున్న భవనంలోని అంతర్గత పనులను త్వరితగతిన పూర్తి చేసి మానవ హక్కుల కమిషన్ కార్యాలయాన్ని అప్పగించాలని స్పెషల్ ఆఫీసర్ , రవాణా, రోడ్లు , భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పిఎస్.ప్రద్యుమ్న రాగమయూరి సంస్థ డైరెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం మానవ హక్కుల కమిషన్ కార్యాలయ నూతన భవనాన్ని పిఎస్.ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి పరిశీలించారు. పిఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ రాగమయూరి సంస్థ వారు మానవ హక్కుల కమిషన్ కార్యాలయాన్ని నిర్మిస్తున్న భవన పనులు పూర్తి అయ్యాయని,ఇప్పటికే ఎలక్ట్రిసిటీ, వాటర్ కొన్ని ఫర్నిచర్ ఏర్పాటు చేశారని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేసి మానవ హక్కుల కమిషన్ వారికి అప్పగించాలని రాగమయూరి సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డిని ఆదేశించారు. నిర్మాణానికి సంబంధించిన బిల్లులను త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులను సెక్రెటరీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ హక్కుల కమిషన్ కార్యాలయ భవనంలోని పనులు పూర్తి అయ్యాయని కొంత ఫర్నిచర్ మాత్రమే ఏర్పాటు చేయవలసి ఉందని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తామని ప్రిన్సిపల్ సెక్రెటరీ వివరించారు. డిఆర్ఒ నాగేశ్వరరావు, రహదారులు, భవనాల శాఖ ఎస్ఇ నాగరాజు, జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి, సిపిఒ అప్పలకొండ, తదితర జిల్లా అధికారులు, రాగ మయూరి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భవనాన్ని పరిశీలిస్తున్న ప్రద్యుమ్న, కలెక్టర్ డాక్టర్ జి.సృజన

అత్యాచార ఘటనపై డిఎస్‌పి విచారణ

- నిందితులను కఠినంగా శిక్షించాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో దళిత మహిళపై జరిగిన సంఘటనపై సిసిఎస్ డిఎస్‌పి శ్రీనివాసులు బుధవారం సాయంత్రం గ్రామంలో విచారణ చేపట్టారు. దళిత మహిళకు అత్యాచారం జరిగిన పొలం, చుట్టూ ప్రక్కల ప్రదేశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తుగ్గలి మండలం ఎద్దుల దొడ్డిలో దళిత మహిళపై సామూహిక అత్యాచారం సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని, వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తిరి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు విచారణకు వచ్చిన సిసిఎస్ డిఎస్‌పి శ్రీనివాసులుకు బుధవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలం పనులకు వెళ్లిన దళిత మహిళ పై విచక్షణ రహితంగా అత్యాచారం చేసి సంఘటనను చిత్రికరించిన దోషులను కఠినాది కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నానాటికి దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నప్పటికీ జిల్లా పోలీస్ యంత్రాంగం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. దళిత మహిళ సంఘటనలో దోషులైన ఈడిగ ఉపేంద్ర, పందికోన బోయ రాముడులను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సుభాష్, వెంకటేష్, పులికొండ, సిపిఎం నాయకులు చిన్న ఈరన్న, ఆదర్శ్, రమేష్, రంగస్వామి, రాముడు పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

దళితులపై తగ్గని దాడులు, అత్యాచారాలు

- ఆందోళనలో దళిత కుటుంబాలు

పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు వారిపై చర్యలు తీసుకోకపోవడంతో గ్రామాలలో దళితులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరంలో తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో దళిత కుటుంబాలకు చెందిన ఇళ్లను విచక్షణ రహితంగా కూల్చేశారు. అడ్డు వచ్చిన వారిని మరొక వర్గం వారు తరిమి కొట్టారు. దీంతో దళిత కుటుంబాలు చివరికి ఊళ్లు వదలవలసిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా తుగ్గలి మండలం నునసరాల గ్రామంలో మొహర్రం వేడుకల్లో తమ వర్గానికి తప్పట కొట్టలేదని దళితుల ఇళ్లకు పోయి చితక బాధారు. తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో గత రెండు రోజుల క్రితం దళిత మహిళను సామూహికంగా అత్యాచారం చేయడమే కాకుండా అక్కడ జరిగిన సంఘటన కూడా చిత్రీకరించి చంపుతామని బెదిరించారు. ఇలా దళితులపై దళితేతరులు దాడులు,అత్యాచారాలు చేస్తుండడంతో దళిత బిడ్డలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జరిగిన సంఘటనలో బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి శిక్షిస్తే మరొకసారి దాడులు చేయకపోవడానికి ఆస్కారం ఉంటుంది. పోలీసులు దాడులు చేసిన వారిని అదుపులోకి తీసుకోకుండా, అరెస్టు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో దళిత కుటుంబాలు దళితేతరులకు భయపడి ఊర్లు వదిలి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని దళితులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

అమీలియోలో మరో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిప్పగిరి మండలం బెల్డోనా గ్రామానికి చెందిన చిన్న రంగమ్మ (21) ఐదు నెలల గర్భవతి. ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆదోనిలోని ప్రవేట్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి డాక్టర్లు వ్యాధిని నిర్ధారించలేక ఉత్తమ డాక్టర్‌ను కలవమని సూచించారు. దీంతో వారు ఈ నెల 10న అమీలియో హాస్పిటల్‌లో చేరగా అక్కడ గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య కంచర్ల అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఆమెకు రెండు గర్భాశయాలు ఉన్నాయని గుర్తించారు. గర్భాశయంలో పిండం పెరుగుతుండగా అది పగిలిపోయింది. దీంతో తీవ్ర నొప్పి వస్తుందని తేల్చారు. వెంటనే శస్త్ర చికిత్స చేసి గర్భాశయాన్ని తొలగించారు. దీంతో పేషెంట్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. పత్రికా విలేకరుల సమా వేశంలో డాక్టర్ కావ్యకంచర్ల ,అనస్థీషియా డాక్టర్ శిల్ప, హాస్పిటల్ ఎండి డాక్టర్ ప్రసాద్ కేసు వివరాలను తెలిపారు. అమీలియో హాస్పి టల్ ఎండి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇది గైనో యుట్రిన్ మాల్ ఫార్మేషన్ అని, దీనిని కనుక్కోవడం చాలా ముఖ్యమన్నారు. ఇలాంటి సమస్యలు ఉన్న వారు తరచూ అబార్షన్స్ లేదా పెళ్లయి మూడు సంవత్సరాలైనా పిల్లలు కాక పోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటుంటారు. అటువంటివారు కచ్చితంగా గైనకాలజిస్టును కలవడం మంచిదని చెప్పారు. పేషంట్ చిన్న రంగమ్మ మాట్లాడుతూ తన సమస్యను పరిష్కరించిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.

బీజామృతంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి- సి బెళగల్

వరి సాగులో బీజామృతంతో అధిక దిగుబడులు సాధించ వచ్చని ఎఒ మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం గుండ్రేవులలో ఎఇఒ సిద్ధు, సిబ్బంది వెంకటేష్, సోమేశ్వరి, నాయక్‌ల సమక్షంలో ఆయా పంటలపై పొలంబడి కార్యక్రమం చేపట్టారు. వరి నాటుకు ఒక రోజు ముందే బీజామృతం వేయడం వలన, వరి నారు కొనలు తుంచడం వలన అధిక వేర్లు వచ్చి అధిక ధాన్యం ఇస్తుందని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు.

మెనూలో నాణ్యత పాటించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో మెనూలో నాణ్యత పాటించాలని మండల ప్రత్యేక అధికారిణి శ్యామల ఆదేశించారు. బుధవారం పోలకల్ హైస్కూల్, మెయిన్ స్కూల్, కెజిబివిలను ఇంచార్జి ఎంపిడిఒ సందీప్, ఎంఇఒ - 2 ఆదమ్ బాషాల సమక్షంలో తనిఖీ చేశారు. వంటల రుచులను చూసి, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించి విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచించారు.

కోట్ల విజయభాస్కరరెడ్డి సేవలు చిరస్మరణీయం

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి సేవలు చిరస్మరణీయమని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. బుధవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి 103 జయంతి సందర్భంగా బిటి.నాయుడు కర్నూలు నగరంలోని పాతకంట్రోల్ రూమ్ ఆవరణలో ఉన్న కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు. అనతరం కిసాన్ ఘాట్‌ను సందర్శించారు. బిట్టి నాయుడు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా, ఎంతో హుందాతనంతో మచ్చలేని మహానాయకుడుగా పేరు సంపాదించుకున్నారని వివరించారు . ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేసి రాష్ట్ర ప్రజల హృదయాలలో తనకంటు ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాక సిడబ్ల్యుసి సభ్యునిగా, కేంద్రమంత్రిగా జాతీయ స్థాయిలో కూడా విజయభాస్కరరెడ్డి తనకంటు ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.

కోట్లకు కాంగ్రెస్ నేతలు నివాళి

కర్నూలు కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి 103వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. భరత్ డిసిసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోట్ల కిసాన్ ఘాటు వద్ద ప్రత్యేకంగా నివాళులర్పించారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డిని నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రాజకీయాల్లో పలువురురి దారి చూపించారని గుర్తు చేసుకున్నారు. కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్త, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్‌సిహెచ్ బజారన్న, కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

డిసిసి కార్యాలయంలో కోట్లకు కంగ్రెస్ నేతల నివాళి

చిన్నటేకూరులో టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న గౌరుచరిత

జగన్‌ను ఇంటికి పంపిద్దాం : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఒక్కసారి అవకాశం ఇస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో మహాశక్తి రథ యాత్ర ప్రచారం , భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గౌరుచరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి గౌరు చరిత ప్రజలకు టిడిపి మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. గౌరు చరిత మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో జగన్ సర్వం ముంచేశాడని రాబోయే ఎన్నికల్లో మళ్ళీ మోసపోవద్దని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం అధికారం లోకి రాగానే "మహా శక్తి " పథకం అమలు చేసి మహిళల స్వావలంబనకు పాటుపడుతాం ఆన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి సోదరికి ఆడబిడ్డనిధి క్రింద నెలకు రూ.1500లు తల్లికివందనం పేరుతో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కోక్కరికి సంవత్సరానికి రూ 15,000 దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం గా అందిస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత ప్రయాణం. అని చంద్ర బాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి గౌరు చరిత వివరించారు. మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు, మాజీ ఎంపిపి వాకటి మాధవి, తడకనపల్లి సర్పంచి సహారాబి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ పురస్కారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి. రామచంద్రారెడ్డిని మారిషస్ ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెంట్ మైండ్ ట్రస్ట్ సంస్థ 2023 సంవత్సరానికి "లీడర్‌షిప్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' విభాగంలో ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల23న మారిషస్ దేశ సెక్రటేరియట్లో ప్రత్యేక కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు పధ్వీరాజ్ సింగ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకుంటారని ఎమ్మెల్సీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మారిషస్‌దేశ విద్యా శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఉన్నతాధికారులు పాల్గొంటారని వెల్లడించింది. ఈ పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్సీ హర్షం వ్యక్తం చేశారు.

23 నుండి బిఇడి 4వ సెమిస్టర్ పరీక్షలు

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఈనెల 19 నుండి జరగాల్సిన బిఇడి నాలుగో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేశారని వైస్ ఛాన్సలర్ ఆనందరావు వెల్లడించారు. ఈ పరీక్షలను ఈనెల 23వ నుంచి నిర్వహిస్తారని వెల్లడించారు.

విజయవాడలో నేడు'కర్నూలు వైభవ వేడుకలు'

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



డాక్టర్ మన్సూర్ రహ్మాన్ దంపతులను సన్మానిస్తున్న నిర్వహకులు

కర్నూలు జిల్లా 165వ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను విజయవాడలో నిర్వహించ నున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జిఆర్‌కె పోడువరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రీనివాసరెడ్డి, గాడిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ కల్కూర, మానవ శక్తి పరిశోధన కేంద్రం ప్రొఫెసర్ ఎస్.మన్సూర్ రెహమాన్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు ప్రధాన కమిషనర్ గౌరవ సలహాదారుగా ఎండి.ఇంతియాజ్ వ్యవహరిస్తారన్నారు. కర్నూలు వైభవం కార్యక్రమ రూపకర్తలు డాక్టర్ మన్సూర్ రహ్మాన్, డాక్టర్ అఖ్తర్‌భాను దంపతులను సన్మానించారు. ఈనెల17 గురువారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఉదయం 10:30 గంటలకు వారు రచించిన గ్లింపుల్స్ ఆఫ్ కర్నూల్ పుస్తకావిష్కరణ ఉంటుంది. కర్నూలు వైభవం ఫోటో ప్రదర్శన సాయంత్రం ఐదున్నర గంటలకు, సదస్సు ఆరున్నర గంటలకు ప్రారంభమవుతుందని, డాక్టర్ కెఎం. ఇస్మాయిల్ హుస్సేన్ స్మారక ఉపన్యాసంతో సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. కర్నూలుకు చెందిన ప్రముఖులు వారి సేవలను గుర్తింపుగా డాక్టర్ కెఎం.ఇస్మాయిల్ హుస్సేన్ స్మారకంగా అత్యుత్తమ స్ఫూర్తి పురస్కారాలను అందించనున్నారు.

పురస్కార గ్రహీతలు: ఇండస్ విద్యా సంస్థల అధినేతకె.రాజశేఖర్, విశ్రాంత ప్రధాన ఆచార్యులు డాక్టర్ఎం.కృష్ణారెడ్డి, ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ సమీవుద్దీన్ ముజమ్మిల్, అరబిక్ ఆచార్యులు డాక్టర్ మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, చరిత్రకారులు ఆచార్య కె.మద్దయ్య, బి. ఇమ్మానియేలు, రచయిత డాక్టర్ .హరికిషన్, జంధ్యాల రఘుబాబు, డాక్టర్ అజీజ్, సాంస్కృతిక సమితి వ్యవస్థాపకులు పత్తి ఓబులయ్య, తెలుగు భాషా వికాస ఉద్యమ నాయకులు జెఎస్ఆర్‌కె.శర్మ, పాత్రికేయులు ఖుద్రతుల్లా ఖాద్రీ, పఠాన్. యూసుఫ్‌ఖాన్, శివశంకర్, ఎం.శ్రీనివాస్ రాజులు ఉన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల రెన్యువల్

డిగ్రీ కళాశాలలో ఒప్పందం ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల రెన్యూవల్ ప్రక్రియకు దరఖాస్తు చేసుకోవాలని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 21లోగా సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు తమ దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు.కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఎంపిక కమిటీలో దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధ్యాపకుల ఒప్పందం ప్రక్రియను రెన్యువల్ చేస్తామన్నారు.

హంద్రీనీవా ద్వారా సాగునీరు విడుదల చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

సమావేశంలో మాట్లాడుతున్న గౌస్ దేశాయి

ప్రజాశక్తి - దేవనకొండ

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటిందని, సరైన వర్షాలు కురవక వ్యవసాయం సంక్షోభంలో ఉందని, మండల రైతులను ఆదుకునేందుకు హంద్రీ నీవా ద్వారా సాగునీటిని విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తెర్నేకల్ సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నాయకులు సూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ మాట్లాడారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, అరకొర వర్షాల నేపథ్యంలో మండలంలో వేసిన పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. చాలా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. గతంలో ఆగస్టు నెల మొదట్లోనే హంద్రీనీవా నీటిని విడుదల చేసే వారని తెలిపారు. ఈఏడాది ఆగస్టు 15 దాటినా నీటిని విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా హంద్రీనీవా నీటిని విడుదల చేసి పాణ్యం, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనేక వనరులున్నా పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు నిత్యం కరువు, కాటకాలకు గురవుతున్నారని తెలిపారు. సిపిఎం మండల నాయకులు అశోక్, యూసుఫ్, మహబూబ్ బాషా, బజారి, శ్రీరాములు, లక్ష్మి రెడ్డి, సుధాకర్, లింగన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంజిబాబు

వేతన ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ లేఖలు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి-ఆలూరు

విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేసిన యాజమాన్యం, విద్యుత్ జెఎసి వేతన ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక శాఖకు లేఖలు రాయనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు తెలిపారు. బుధవారం ఆలూరు సబ్ డివిజన్‌లో ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, అధికారుల సమస్యలపై విద్యుత్ జెఎసి నాయకులు ప్రభుత్వంతో చర్చలు జరిపిన తర్వాత అంగీకారమా లేదా అని ఉద్యోగ కార్మికులతో చర్చించాలని తెలిపారు. అప్పుడు నిర్ణయం తీసుకోవాలని, అలా కాకుండా ప్రభుత్వం చెప్పిన దానికి తలొగ్గి చట్టవ్యతిరేకంగా ఒప్పందం చేసుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగ, కాంట్రాక్టు కార్మికులు, ఇంజినీర్లు, అధికారులు తమకు అంగీకారం లేదని వ్యక్తిగతంగా రాష్ట్ర కార్మిక శాఖ అధికారులకు మెయిల్ లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా లేఖ పంపాలని తెలిపారు. డిమాండ్లను పరిష్కరించే వరకు వివిధ దఫాలుగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి, విద్యుత్ ఉద్యోగులు కాలప్ప, నాగేంద్ర, నటరాజు పాల్గొన్నారు.

అధికారులకు అవార్డులు అభినందనీయం

ప్రజాశక్తి - ఆదోని

అవార్డు తీసుకున్న వారితో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం అందజేసిన ఉత్తమ సేవా అవార్డులు ఆదోని అధికారులు పొందడం అభినందనీయమని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కొనియాడారు. బుధవారం వారిని పలువురు అభినందించారు. ఉత్తమ సేవలు అందించినందుకు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఎస్పీ శివ నారాయణ స్వామి, వన్ టౌన్ సిఐ విక్రమ సింహా, ఎఎస్ఐ సమ్మద్, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, కానిస్టేబుల్ రామచంద్రలు, మున్సిపాలిటీ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ జూబియా సుల్తానా, ఉద్యోగులు శాంతి కుమారి, ఈరన్న, సచివాలయ వార్డు సెక్రటరీలు వేణుగోపాల్, యశస్విని, అశోక్, నాగరాజు, పావని, సరోజలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

దేవరగట్టులో అమావాస్య పూజలు

ప్రజాశక్తి - హోళగుంద : మండలంలోని నెరణికి, నెరణికి తండా దేవరగట్టు కొండ గుహలో వెలసిన శ్రీమాల మల్లేశ్వర స్వామివారిని బుధవారం శ్రావణమాసం అమావాస్య సందర్భంగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం 6 గంటల నుంచి అర్చకులు జయ మల్లయ్య స్వామి, మల్లికార్జున స్వామిలు స్వామివారికి అభిషేకం, బండారు అర్చన చేసి, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- 29 నుంచి ఆరాధనోత్సవాలు
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

శ్రీరాఘవేంద్రస్వామి 352వ సప్తరాత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు పేర్కొన్నారు. బుధవారం శ్రీమఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 4 వరకు ఆరాధనోత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈనెల 29న ధ్వజారోహణతో ప్రారంభమై గోపూజ, అశ్వపూజ, లక్ష్మీ పూజ, ధాన్య పూజలు నిర్వహిస్తామని తెలిపారు. 30న శాఖోత్సవం, రజత మండపోత్సవం, 31న పూర్వారాధన, సెప్టెంబర్ 1న మధ్యారాధన, 2న ఉత్తరారాధన (మహారథోత్సవం) నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యారాధన సందర్భంగా సాంప్రదాయం ప్రకారం టిటిడి నుంచి పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆరాధనోత్సవాల్లో పాల్గొనే భక్తులకు దర్శనం, వసతి, సామూహిక వసతి, స్నానాలు చేసేందుకు తుంగభద్ర నది ఒడ్డున షవర్లు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు, అంబులెన్స్ సదుపాయం, భోజన సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, పోలీసు భద్రత వంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యులకు, గర్భిణులకు స్వామి వారి దర్శనార్థం ప్రత్యేక క్యూలైన్ ద్వారా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఈ ఆరాధనా మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్ వస్తున్నారని చెప్పారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా పలువురికి రాఘవేంద్రుని అనుగ్రహ ప్రశస్థి అవార్డులు ప్రదానం చేస్తున్నామని తెలిపారు. సప్త రాత్రోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్ రావు, బిందు మాధవాచార్ పాల్గొన్నారు.

ఆరాధనోత్సవ ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సమీక్ష

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 4 వరకు జరిగే రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలపై చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ఇఇ సురేష్ కోనాపూర్, సూపరింటెండెంట్ పురాణిక్‌తో చర్చించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్ వస్తున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను ఎస్ఐ వేణు గోపాల్ రాజును అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్‌కు స్థలాన్ని పరిశీలించారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలకు వస్తున్న విఐపిలు, భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, వైద్య, గ్రామ పంచాయతీ వంటి శాఖల అధికారులకు బాధ్యతలను అప్పగించారు. డిప్యూటీ తహశీల్దార్ శశిశేఖర్ పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

తాగునీరూ అందించలేకపోతున్నాం

- దేగులపాడు సర్పంచి నీలకంఠ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో సర్పంచులు పరిస్థితి నానాటికీ దిగజారుతోందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు తాగేందుకు నీరు కూడా అందించలేకపోతున్నామని దేగులపాడు సర్పంచి నీలకంఠ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిప్పగిరిలో ఆయన మాట్లాడారు. గ్రామంలో దాదాపు 4 నెలల నుంచి ప్రజలు తాగునీరు లేక అల్లాడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గతనెలలో మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో తాగునీటి సమస్యను ఎంపిపితో సహా అధికారుల దృష్టికి తెచ్చానని తెలిపారు. సమావేశంలో 'చేస్తాం... చూస్తామ'ని బదులిచ్చి వెళ్లిపోతున్నారని చెప్పారు. ఇప్పటివరకు పరిష్కరించలేదని తెలిపారు. ప్రజలకు ఏం చెప్పాలో అర్థం కావడం లేదన్నారు. చింతకుంట జలాశయానికి 20 రోజుల క్రితం నీరు నింపారని, ఇప్పటివరకు గ్రామాలకు తాగునీరు పంపింగ్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్యానికి అధికారులు, సంబంధిత కాంట్రాక్టుదారులే సమాధానం చెప్పాలని కోరారు. గ్రామాల్లో ప్రజలకు సమయానికి తాగునీరు అందించకపోతే ప్రజాప్రతినిధులు ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా మేల్కొని సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నామని తెలిపారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం తహశీల్దార్ రామేశ్వరరెడ్డిని బుధవారం సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ రామేశ్వర రెడ్డి ఉత్తమ సేవలను గుర్తించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కలెక్టర్ సృజన అవార్డు అందజేశారు. బుధవారం ప్రతిభ హైస్కూల్ యాజమాన్యం తహశీల్దార్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడుతూ... ప్రతిభ కలిగిన వారికి ఎప్పుడైనా, ఎక్కడైనా ఇలాంటి సత్కారం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఆర్‌డిఒగా పదోన్నతి పొందాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, జయలక్ష్మి, రామలక్ష్మి, భీమేష్, రాజు, విరుపాక్షి, పరమేష్, శిరీష, ముముతాజ్ పాల్గొన్నారు.

ఎంపిడిఒ అల్లాబకాష్‌కు అవార్డు

ఆలూరు : ఆలూరు ఎంపిడిఒ అల్లాబకాష్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల్లో ఆయా మండల అధికారులకు కలెక్టర్ సృజన, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో అవార్డులు అందజేశారు. జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు ఎంపిడిఒ అల్లాబకాష్‌కు అవార్డు రావడంతో బుధవారం మండల కార్యాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

కౌతాళం కెజిబివి విద్యార్థికి ఎస్పీ ప్రశంస

కౌతాళం : కౌతాళంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థి నవ్యను ఎస్పీ జి.కృష్ణకాంత్ ప్రశంసించారని కెజిబివి ప్రిన్సిపల్ పుష్పలత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. కర్నూలు నగరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో 9వ తరగతి చదువుతున్న నవ్య నేతృత్వంలో పాఠశాలకు చెందిన 10 మంది బాలికలు మార్చ్ ఫాస్ట్ పెరేడ్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఎస్పీ కృష్ణకాంత్ నవ్యకు మెడల్ అందించి అభినందించినట్లు చెప్పారు. బాలికలు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించే విధంగా తీర్చిదిద్దాలని సూచించినట్లు తెలిపారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి : ఎడిఎ

ఆలూరు : ఈఏడాది ఖరీఫ్‌లో పంట సాగు చేసిన ప్రతి రైతూ ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆలూరు ఎడిఎ సునీత తెలిపారు. బుధవారం ఆలూరు పట్టణ ప్రాంతంలోని రైతుభరోసా కేంద్రం-1 ఆధ్వర్యంలో రైతులతో కలిసి పంట పొలాల్లో ఈ-క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ-క్రాప్ నమోదు చేసుకోకపోతే పంట నష్టపరిహారం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, రైతు భరోసాకు అనర్హులు అవుతారని తెలిపారు. ఈ-క్రాప్ నమోదుకు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, రైతు బ్యాంకు పుస్తకం జిరాక్స్‌తో పాటు సెల్ నెంబరుతో రైతుభరోసా కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ఎఒ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

'నిందితులను కఠినంగా శిక్షించాలి'

గోనెగండ్ల : తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన దళిత మహిళపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులు ఈడిగ ఉపేంద్ర, రామానాయుడును కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేష్ డిమాండ్ చేశారు. బుధవారం గోనెగండ్లలోని బస్టాండ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. పొలం పనులకు వెళ్లిన దళిత మహిళ నోట్లో నిందితులు గుడ్డలు కుక్కి అత్యాచారం చేసి, సెల్ ఫోన్‌లో చిత్రీకరించారని తెలిపారు. బయటకు చెబితే చంపేస్తామని బెదిరించిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. చర్మకారుల సంఘం నాయకులు నరసన్న, పెద్ద కొండయ్య, ఆటో యూనియన్ నాయకులు తేజ, రంగ, కులుమాల ఖాజా, పారిశుధ్య కార్మికుల సంఘం సభ్యులు లింగన్న పాల్గొన్నారు.

టిడిపితోనే బదినేహాల్ గ్రామాభివృద్ధి

- టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని బదినేహాల్ గ్రామాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల్లో టిడిపి బలపరచిన సర్పంచి అభ్యర్థి హరిజన వీరేష్ (కత్తెర గుర్తు)కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బుధవారం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బదినేహాల్ గ్రామంలో మార్పు మొదలైందని, కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనకబడిందన్నారు. నిధుల్లేక పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. గ్రామంలో పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, ఆర్‌టిఎస్ ప్రోగ్రామ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ దశరథ రాముడు, మైనారిటీ జిల్లా కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్, దొడ్డన్న గౌడ్, కాత్రికి మాజీ సర్పంచి చంద్ర, కావలి ఈరప్ప, శివప్పగౌడ్, సూగూరు నాగేష్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, సురేంద్ర, డేవిడ్, బదినేహాల్ నాయకులు బోయ వీరేష్, నరసింహులు, ఈరన్న, ఉమేష్ గౌడ్, రంగస్వామి, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, మంజునాథ్ పాల్గొన్నారు.

బదినేహాల్‌లో ప్రచారం చేస్తున్న బిటి, తిక్కారెడ్డి

పదవులకే వన్నెతెచ్చిన కోట్ల

- ఘనంగా విజయభాస్కరరెడ్డి జయంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర రెడ్డి రైతుల కోసం పరితపించిన మహనీయుడని, ఆయన పదవులకే వన్నెతెచ్చారని టిడిపి నాయకులు కొనియాడారు. బుధవారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో కోట్ల విజయభాస్కర రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా విజయభాస్కరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. కోట్ల విజయభాస్కర రెడ్డి రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పదవులకే వన్నెతెచ్చారని తెలిపారు. పల్లెపల్లెకు తాగు, సాగునీరు అందించారని చెప్పారు. మహిళల ఆత్మగౌరవం కోసం వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సారాను నిషేధించిన మహోన్నతుడని కొనియాడారు. టిడిపి నాయకులు బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మండలం ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, బనవాసి శ్రీకాంత్ రెడ్డి, కె.తిమ్మాపురం కురుమన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు మేటి వలీబాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ఫ్ హుస్సేని, దర్జీ మోషన్న, ఎస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, 6వ వార్డు శంకర్ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కోట్ల జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు బండి గింజల రంగన్న, ఉచ్చీరప్ప, మలకన్న, డీలర్ బండ్లయ్య, ఆకుల వీరేష్, రాజ్ గోపాల్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, చంద్ర, సర్పంచి భర్త బండ్లయ్య, పొట్లపాడు సుధాకర్, తెర్నేకల్ నాగేష్, తెలుగు యువత నాయకులు కాశీం, మస్తాన్, డిష్ సుభాన్, చాంద్ బాషా, బాలయ్య ఫ్యాన్స్ చాంద్ బాషా పాల్గొన్నారు. **ఆదోని(రూరల్)**లోని కోట్ల సర్కిల్‌లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రాయచోటి సుబ్బయ్య, మాజీ సర్పంచి బి.సోమశేఖర్‌రెడ్డి, నసీరుద్దీన్ పటేల్, దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, సూగూరప్ప, బ్యాంకు సిఇఒ గట్టు మురళీ కుమార్, లక్ష్మణయ్య శెట్టి, బ్యాంకు మేనేజర్ జుల్ ఫికర్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని ప్రభుత్వ 30 పడకల ఆస్పత్రిలో కోట్ల విజయభాస్కర రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా కోట్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి మండల నాయకులు, మాజీ సర్పంచి రంగముని, ప్రభాకర్ నాయుడు, బ్రహ్మయ్య ఆచారి, బాబు నాయుడు, చెన్నల రాయుడు, అక్బర్ వలీ మాట్లాడారు. నాయకులు గాజులదిన్నె హనుమంతు, అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్, కౌలుట్లయ్య నాయుడు, దరగల మాబు, యూనుస్, పోలకల్ వెంకటేశ్వర్లు, గంజిహళ్లి సుధాకర్, రాము, డి.మాబు, గాజులదిన్నె రంగస్వామి పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అవార్డులు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్పీ కృష్ణ కాంత్, జెసి నారపురెడ్డి మౌర్య చేతులమీదుగా అవార్డులు అందించారు. ఉత్తమ సబ్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్, ఉత్తమ తహశీల్దార్‌గా వెంకటలక్ష్మి, ఉత్తమ విఆర్‌ఒలుగా కుప్పగల్ విఆర్‌ఒ వామన్ రావు, పెద్దతుంబలం విఆర్‌ఒ చిన్న ఈరన్న, అమరావతి నగర్ విఆర్‌ఒ రాజశేఖర్ గౌడ్, డిఎల్‌పిఒ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ తేజ, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ దంపతులు చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. అలాగే పెద్దహరివాణం బీసీ హాస్టల్ వార్డెన్ శివుడు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పి.వెంకటలక్ష్మి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పెద్దహరివాణం పిహెచ్‌సి పరిధిలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఉత్తమ సూపర్‌వైజర్ అవార్డు అందుకున్నారు. ఇస్వీ ఎఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి విజయవాడలో జిఎస్‌డబ్ల్యుఎస్ డాక్టర్ జి.లక్ష్మయ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధికారులు బుధవారం అభినందించారు.

ADONI MUNICIPALITY

e-Procurement Tender Notice

Roc.No.16/2023-24-E1 **Dated : 14-08-2023.**

Invites Tender Notice under General Funds, 15th FC 2020-21, 15th FC 2021-22, SAC Funds and GGMP Funds

Down loading Start date and Time : 19.08.2023 @ 5.00 PM

Down loading End date and Time : 07.09.2023 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in.** or Cell No.98499 06650

Commissioner, Adoni Municipality.

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE, ADONI
AS NO 5/2023

Between
Chudi Lakshmi Reddy & Others .... Appellants
Chudi Ramachandra Reddy and others .... Respondents

To
Basavanthamma Wo M. Malla Reddy & D/o. Chenna Basamma R/o Ward No: 1, Masjed Street, Jampapuram (V) Post Kosigi (M), Kurnool (D), A.P.

Madam,

Please take notice that the above named Appellants have prefered the above Appeal in the above said Court against you and others as against the Judgement and decree passed by the principal. Junior Civil Judge Court Adoni in O.S. No. 217/2015 dt 15-09-2022. The said Appeal stands posted to dt: 08-09-2023 for your appearence in the above said Court.

If you failed to appear on that day by 10-30 AM before the said court Either through Advocate or personaly, the matter, will be heard and decided by Setting you Ex-parte.

Y. RAMI REDDY, B.Sc. B.L.
Advocate,
Cell : 9440554493

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
A.S.No. 20 OF 2020

BETWEEN:
Mr Jetti Thimmappa S/o. Late J Anjineya. ... Appellant

AND

1.Mr Bandaru Krishna Murthy S/o. B Anjineya and others. ...Respondents

To
1.Mr J Loknath S/o. J. Anjiineya, aged about 52 years, Hindu, resident of Chintakunta Village and Taluq, Halaharvi Mandal, Alur, Kurnool District, A.P. (R2)
2. Mr J Prahalad S/o.J.Anjiineya, aged about 50 years, Hindu, resident of Amruthapuram Village, Halaharvi Mandal, Kurnool District, A.P. (R3)
3.Smt J Kamakshamma W/o. J. Anjiineya, aged about 65 years, Hindu, resident of Amruthapuram Village, Halaharvi Mandal, Kurnool District, A.P. (R4)
4. Asundi Kristappa S/o. Asundi Lingappa, Hindu, aged about 45 years, resident of Amruthapuram Village, Halaharvi Mandal, Kurnool District, A.P. (R5)

That Appellant has preferred an appeal as against the Decree and Judgment passed by the Court of the Junior Civil Judge at Alur in O.S No 38 OF 2014 dated 26.05.2020. As such you are hereby required to appear in this Court in person or by apleader duly instructed on the 31 th day of AUGUST 2023 at 10-30 O' clock for hearing of the appeal. If no appearance is made on your behalf by yourself or your pleader or some one by law authorised to act for you in this appeal it will be heard and decided in your absence.

ADVOCATE FOR THE APPELLANT
(ALHAJ A MANSOOR AHMED)

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.721/2019

యస్.సురేష్. ...వాది

-ఎదురు-

యం.శ్రీనివాసులురెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

యం.శ్రీనివాసులురెడ్డి తండ్రి తెలియదు, హెడ్ కానిస్టేబల్-2386, సి.బెలగల్ పోలీస్‌స్టేషన్, సి.బెలగల్ మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.15,000/-లు ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.ఆర్.క్రిష్ణ,
యస్.పాపన్న,
వాది తరుపు అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.33/2023 ఇన్ ఓ.యస్.నెం.154/2023

మేడమ్ విజయ్‌బాబు. ...అర్జీదారు/వాది

-వర్సెస్-

యం/యస్. పరిమళా ఎజెన్సిస్ రెప్రజెంటెడ్ బై బి.శరత్ బాబు మరియు ఇద్దరు. ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

రెండవ రెస్పాడెంటుకు నోటీసు

అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.

పై అర్జీదారుడు మీపై దావ దాఖలు చేసి రెండవ రెస్పాడెంటు యొక్క స్థిరాస్థి జప్తి కోరినాడు అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 4-09-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది.04-09-2023

టి.ఈశ్వర్‌బాబు,
అర్జీదారు/ తరుపు అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.240/2022

షేక్ నూర్జహన్ బేగం. ...వాది

-వర్సెస్-

ఆర్.గోపాల్ మరియు ఇతరులు. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్లు

శ్రీమతి సరోజమ్మ భర్త లేటు శాంతమూర్తి, గృహిణి, వయస్సు 50 సంవత్సరాలు, గీతానగర్, బళ్ళారి చౌరస్తా, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులు అయిన మీపైన దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపైన ప్రతివాదులు అయిన మీపైన పైకోర్టులో దావా చేసినది. ఇందులో 3 వ ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 24-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు (మం), కర్నూలు మున్సిపాల్ కార్పోరేషన్ పరిధిలోని గీతానగర్‌లోని సర్వే.నెం.303/1లోని ప్లాటు నెం.7.

తూర్పు : ప్లాటు.నెం.13
పడమర : 30 అడుగుల రోడ్డు
ఉత్తరం : సర్వే.నెం.300 గల భూమి
దక్షిణం : ప్లాటు.నెం.7 లోని మిగిలిన స్థలం

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.ఆర్.క్రిష్ణ,
యస్.పాపన్న,
వాది తరుపు అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.154/2023

మేడమ్ విజయ్‌బాబు. ...వాది

-వర్సెస్-

యం/యస్. పరిమళా ఎజెన్సిస్ రెప్రజెంటెడ్ బై బి.శరత్ బాబు మరియు ఇద్దరు. ...ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

1.బి.శరత్ బాబు తండ్రి సుబ్రమణ్యం, వ్యాపారం, షాప్ నెం.3,మయూరి హైట్స్, కింగ్ మార్కెట్, కర్నూలు.
2. అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.
3. అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు.

వాది తన ప్రాంసరు నోటు బాకీ రాబటుకొనుటకు మీపై పై కోర్టులో దావ దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాదులు అయిన మీకు ఎమైన ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 4-09-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది.04-09-2023

టి.ఈశ్వర్‌బాబు,
వాది తరుపు అడ్వకేటు, కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ADONI
O.S NO 322 OF 2022

Between:-
Mr A Ajay Kumar. ...Plaintiff

AND

Mr Somanna. ...Defendant

SUMMONS

To
Mr Somanna S/o. Marappa, aged about 47 years, Hindu, Sand Business, resident fo Alasandgotti Village, Adoni Mandal, Kurnool District, A.P. Cell No. 9113984882. (Defendant)

Whereas the above named plaintiff has got a suit filed for recovery of amount against you. The matter stands posted to 22.08.2023 as such your are hereby summoned to appear before this Hon'ble Court and in the event of your failure to appear on 22.08.2023 at 10.30 A.M you will be Set Ex-Parte and further you are hereby directed to file written statement within 30 days of service of this summons in your defence.

ADVOCATE FOR THE PLAINTIFF
(ALHAJ A MANSOOR AHMED)

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: ADONI
IA.No.280/2023 in O.S.No.150/2015

A.Suseelamma & others. ...Petitioners

V/s

A.Rami Reddy & others. ...Respondents

NOTICE TO THE RESPONDENTS

To
R.4. G.S. Nazeer Ahmed S/o Late G.S Bale sab,
R.5. G.S. Nisar Ahmed S/o Late G.S Bale sab,
R.6. G.S. Rafiq Ahmed S/o Late G.S Bale sab,
R.7. G.S. Jahid Ahmed S/o Late G.S Bale sab,
R.8. Jareena Begum D/o Late G.S Bale sab,
R.9. Rahina Begam D/o Late G.S Bale sab,
R.10. Munni Begam D/o Late G.S Bale Sab,
All are R/o H.No.1/1447, Yemmiganur town, Kurnool Dist.

Whereas the petitioners have filed the petition Under Order 22 Rule 4 of CPC for adding of you as legal heirs of the deceased defendant No.2. Balesasheb Hence you are hereby called upon to appear before this court on 21.08.2023 at 10.30 AM in person or through an advocate and answer the petition, otherwise the matter will be decided on merits.

(BY COURT ORDER)

Sri, M. Narasan Gouda,
Advocate,
Adoni,
Kurnool Dist.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.113/2022 ఇన్ ఓ.యస్.నెం.240/2022

షేక్ నూర్జహన్ బేగం. ...అర్జీదారు/వాది

-వర్సెస్-

ఆర్.గోపాల్ మరియు ఇతరులు. ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

3వ రెస్పాండెంటు మరియు 3వ ప్రతివాదికి నోటీసు

శ్రీమతి సరోజమ్మ భర్త లేటు శాంతమూర్తి, గృహిణి, వయస్సు 50 సంవత్సరాలు, గీతానగర్, బళ్ళారి చౌరస్తా, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలోకి రెస్పాండెంట్లు / ప్రతివాదులుకాని వీరికి చెందిన ఇతరులు ఎవరైనను షెడ్యూలు ఆస్తిలోకి రాకుండా యాడ్ ఇంటరీమ్ ఇంజక్షన్ ఇవ్వమని పై కోర్టులో అర్జీదాఖలు చేసినది. ఇందులో 3వ ప్రతివాది / రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 24-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు ఆర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

షెడ్యూలు :

కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు (మం),కర్నూలు మున్సిపాల్ కార్పోరేషన్ పరిధిలోని గీతానగర్‌లోని సర్వే.నెం.303/1లోని ప్లాటు నెం.7.

తూర్పు : ప్లాటు.నెం.13
పడమర : 30 అడుగుల రోడ్డు
ఉత్తరం : సర్వే.నెం.300 గల భూమి
దక్షిణం : ప్లాటు.నెం.7 లోని మిగిలిన స్థలం

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.ఆర్.క్రిష్ణ,
యస్.పాపన్న,
అర్జీదారు తరుపు అడ్వకేట్లు, కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE II ADITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI.
O.S.NO.6/2022.

Between:
P. Viswanath. ...Plaintiff.

V/s

P. Narayana Swamy and 10 others. ...Defendants.

SUMMONS TO DEFENDANTS. No.2.&D.6 TO D.11.

To
D.2. P. Rajendra Prasad, S/o. Late Hanumappa, Agriculturist, resident of H.No.2/56A, B. C. Colony, JOHARAPURAM-Village, Aspari-Mandal, Kurnool District.
D.6. P. Sujatha, W/o. P. Rama Krishna, House-Wife, Resident of H.No. 1/541-1138, Raghavendra Colony, Beside Chinmaya Mission, ADONI-518302. Kumool District.
D.7. P. Kiran Kumar, S/o. P. Obula Naidu, Resident of Flat. No. 104, Alekya Castle, Plot No.658, 659, Aparna County Lane, Mathrusri- Nagar, Miyapur, Tirumalagiri, Hyderabad.
D.8. P. Sri Lakshmi, W/o. P. Kiran Kumar, Resident of Flat. No. 104, Alekya Castle, Plot No.658, 659, Aparna County Lane, Mathrusri-Nagar, Miyapur, Tirumalagiri, Hyderabad.
D.9. A.Ganganna, S/o. Eswarappa, resident of H.No.2/5, JOHARAPURAM-Village, Aspari-Mandal, Kurnool District.
D.10. P. Rajamma, W/o. P. Rajendra Prasad, resident of H.No.2/56A, B. C. Colony, JOHARAPURAM-Village,Aspari- Mandal, Kurnool District.
D.11. P. Kondoji Rao, S/o. Late Purimetla Ramappa, resident of Krishna Nagar, KURNOOL, Kurnool-District.

Whereas above named Plaintiff filed the above case for Partition of the Plaint schedule properties in to six equal halves and declare Plaintiff each 1/6th share in the Plaint Schedule properties, against the defendants. Hence take the summons, if you have got any objection for the above suit, you may appear before this Hon'ble Court on 08.09.2023, at 10.30 A.M. either in person or through an Advocate and file your objection. If you fail to do so, the suit will be decided ex-parte..

// BY ORDER OF THE COURT //

V.SRIRAMULU,
B.Com., LL.B.,(Spl).,
ADVOCATE FOR PLAINTIFF
ADONI.
Cell.No.9440244475.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

- కూలిన పాఠశాల తరగతి గది గోడ - భోజన సమయం కావడంతో అందరూ ఆరు బయట
- ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు - శిథిలావస్థలో ఉందని చెప్పినా పట్టించుకోని అధికారులు

తరగతి గది గోడ కూలి విద్యార్థుల బ్యాగుల మీద పడిన రాళ్లు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం విద్యార్థులు ఆరుబయట భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా పాఠశాల గోడ కూలింది. గోడ కూలిన శబ్ధానికి అందరూ ఒక్కసారిగా ఏమి జరిగిందోనని భయభ్రాంతులకు గురయ్యారు. గోడ కూలిన సమయంలో విద్యార్థులందరూ బయట ఉండడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. కూలిన గోడ రాళ్లు విద్యార్థుల పుస్తకాలు, బ్యాగులపై పడ్డాయి. వివరాలు..

ప్రాథమిక పాఠశాలలో మొత్తం రెండు గదులు ఉన్నాయి. ఒక తరగతి గదిలో 1 నుంచి 3వ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మరొక తరగతి గదిలో 4, 5వ తరగతి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో హెచ్‌ఎం, ఉపాధ్యాయుడు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. బుధవారం ఉపాధ్యాయుడు సెలవు పెట్టడంతో హెచ్‌ఎం 38 మంది విద్యార్థులందరికీ ఒకే గదిలో బోధన చేశారు. అయితే పాఠశాల భవనం అప్పటికే శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం పుస్తకాల బ్యాగులను తరగతి గదుల్లోనే ఉంచి బయటికి వచ్చారు. భోజనం చేస్తున్న సమయంలో 4,5 తరగతుల గది గోడ కూలి పడింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. విద్యార్థులు చదువుకునే సమయంలో పాఠశాల గోడ కూలి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది. ప్రభుత్వం నాడు-నేడు కింద పాఠశాలలను ఎంపిక చేసి లక్షల రూపాయల ఖర్చు చేసి అధునాతన గదులను, ప్రహరీ గోడలను నిర్మిస్తుంది. శిథిలావస్థకు చేరుకున్న హుస్సేనాపురం పాఠశాలను మొదటి, రెండవ విడతల్లో నాడు-నేడు కింద ఎంపిక చేయలేదు. మూడో విడత కింద నాడు-నేడు కింద ఈ పాఠశాలను ఎంపిక చేసినా పనులు మొదలు పెట్టలేదు. దీంతో శిథిలావస్థలో ఉన్న గదుల్లోనే గత్యంతరం లేక ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న పాఠశాలలోనే భయం భయంగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు గడుపుతున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు సైతం అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు స్పందించరా అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పాఠశాలలను పునర్మించాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదు
ఎర్రగుడి గ్రామ సర్పంచి దోనపాటి వరలక్ష్మి

హుసనాపురం గ్రామంలో పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకుపోయినా పట్టించుకోలేదని ఎర్రగుడి గ్రామ సర్పంచి దోనపాటి వరలక్ష్మి తెలిపారు. హూస్సేనాపురం గ్రామంలో పాఠశాలలో కూలిన గోడను సర్పంచి దోనపాటి వరలక్ష్మి, టిడిపి నాయకులు దోనపాటి భాస్కర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో గోడ కూలంతో పెను ప్రమాదం తప్పిందని, విద్యార్థులు ఉండింటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మండల మీటింగ్‌లో అధికారుల దష్టికి పాఠశాల పడిపోవడానికి సిద్ధంగా ఉందని ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకో లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కోరారు.

పడిపోయిన గోడను పరిశీలిస్తున్న సర్పంచ్ దోనపాటి వరలక్ష్మి

కౌలు రైతులకు

విరివిగా రుణాలు ఇవ్వండి

- ప్రతి గురువారం ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు స్వీకరించండి
- స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసు కుంటున్న రైతులకు విరివిగా రుణాలందించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్‌బిఐ ఏజీఎం మహమ్మద్ జైర్ రెహామాన్, నాబార్డ్ డిడియం సుబ్బారెడ్డి, యూబీఐ రీజినల్ హెడ్ పి.నరసింహారావు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ హెడ్ పిఎస్ నవీన్ కుమార్, ఎల్‌డియం రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 20,600 మందికి సిసి కార్డులు జారీ చేశామని తెలిపారు. కౌలు రైతులను బ్యాంకుల వారీగా లక్ష్యాన్ని కేటాయించి సంబంధిత జాబితాలను బ్యాంకర్లకు అందచేయాలని జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించారు. ప్రతి గురువారం ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. అలాగే 132 చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలందించి యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎంఈజీపి, స్టాండ్ అఫ్ ఇండియా, ముద్ర స్కీమ్ రుణాలకు సంబంధించి ప్రజల్లో విస్తత అవగాహన కల్పించి అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. చెంచుగూడెంలలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి ఖాతాలు లేని చెంచులందరికీ ఖాతాలు ప్రారంభించి బ్యాంకింగ్ సౌకర్యం కల్పించాలని ఎల్డిఎంను ఆదేశించారు. వ్యవసాయం, మత్స్యశాఖ, పశుసంపద రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు. నంద్యాల ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు రూపొందించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఫిష్ ఆంధ్ర పథకం కింద మత్స్యకారులను ప్రోత్సహించి విరివిగా రుణాలు అందజేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ అన్ని సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బేస్ క్యాంప్‌లతోనే అడవులకు రక్షణ : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

బేస్ క్యాంప్‌లతోనే అడవులకు రక్షణ ఉంటుందని, అడవుల్లో వణ్యప్రాణులను వేటాడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆత్మకూరు డిఎఫ్ఒ అలాన్ చాంగ్ టెరన్ తెలిపారు. మంగళవారం మండలంలోని ముసలిమడుగు సెక్షన్ గుమ్మాడాపురం బీట్‌లో ఉన్న కృష్ణా రివర్లో ఉన్న చీమల తిప్ప ఫారెస్ట్‌లో ఆత్మకూర్ రేంజర్ పట్టాభి ఆధ్వర్యంలో నూతన బేస్ క్యాంప్‌ను డిఎఫ్ఒ ప్రారంభించారు. ముందుగా బేస్ క్యాంప్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర కృష్ణా నది ప్రాంత సరిహద్దుల్లో ఉన్న చీమల తిప్ప అటవీ బేస్ క్యాంప్‌ను అతి కష్టం మీద కట్టామన్నారు. బేస్ క్యాంపులు అడవుల, జంతువుల సంరక్షణ కోసమన్నారు. సుమారు 6 లక్షల రూపాయలతో ఈ బేస్ క్యాంపు నిర్మించామన్నారు. ఈ బేస్ క్యాంపులో రివర్ పార్టీ ప్రొటక్షన్ వాచ్చర్స్ నిత్యం అడవిని కాపాడుతూ ఉంటారని తెలిపారు. ఇంజన్ బోటు ఏర్పాటు చేశామన్నారు. ఈ బేస్ క్యాంపులో మొత్తం 5 మంది ప్రొటక్షన్ వాచ్చర్స్ ఉంటారని తెలిపారు. అనుమతి లేనిదే ఎవరూ అడవిలోకి ప్రవేశించకూడదన్నారు. కార్యక్రమంలో నాగలూటీ రేంజర్ దొరస్వామి, బైర్లుటి రేంజర్ రామకోటి, యాంటీ పోచింగ్ రేంజర్ శుభాష్, వెలుగోడు రేంజర్ ఖాన్, సెక్షన్ ఆఫీసర్స్ నాగేశ్వరరావు, శ్రీను, గురువయ్య, బీట్ ఆఫీసర్స్ పాములేటి, బాలయ్య, కృష్ణకాంత్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రాంబాబు, ప్రొటక్షన్ వాచ్చర్స్ పాల్గొన్నారు.

బేస్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డిఎఫ్ఒ

కెసికి నీరివ్వాలని రైతులతో ఎమ్మెల్యే ధర్నా

- ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద రైతులు ధర్నా - ఎట్టకేలకు సాయంత్రం నీటిని విడుదల చేసిన అధికారులు

కెసి కెనాల్‌కు నీరు విడుదల చేయాలని మల్యాల ఎత్తిపోతల పథకం వద్ద రైతులతో కలిసి ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూర్ మండలంలోని మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కెసికి నీటిని విడుదల చేయాలని కోరుతూ రైతులతో కలిసి ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తూ నిరసన తెలిపారు. మల్యాల లిఫ్ట్ నుండి నీళ్లు విడుదల చేసేలా అధికారులపై నియోజవర్గ నేతల ఒత్తిడి నేపథ్యంలో నాటకీయ పరిణామాల నడుమ సాయంత్రం ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు మల్యాల లిఫ్ట్ ఇరిగేషన్ల గేట్లు ఎత్తి కెసి కెనాల్‌కి నీటిని విడుదల చేశారు. దీంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. సిఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద రైతులు ధర్నా - కెసికి నీటి విడుదల

పగిడ్యాల : కెసి కెనాల్‌కు సాగు నీటిని విడుదల చేయాలని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని పగిడ్యాల మండలంలోని ఆయా గ్రామాల రైతులు బుధవారం ముట్టడించారు. కెసి కెనాల్‌కు నీళ్లు విడుదల చేయాలి, మా నియోజకవర్గంలో నీళ్లు మాకే వినియోగించాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. వర్షాలు సక్రమంగా కురువక సాగు చేసిన పంటలు ఎండిపోతున్నా పాలకులు, అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి పంటలు సాగు చేస్తే కళ్ళ ముందే ఎండిపోతున్నాయని, తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ రైతులు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుంటే హెచ్‌ఎంఎస్ ద్వారా ఇతర జిల్లాలకు నీటిని తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇక్కడున్న నీరు ఇక్కడికే వినియోగించకుండా ఇతర జిల్లా తరలించడం సరికాదన్నారు. కెసి ఆయకట్టు కింద పంటలు సాగు చేశామని, నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల కోసం నాయకులు నీళ్లు ఈ రోజు వస్తాయి, రేపు వస్తాయంటూ చెప్పి రైతుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కెసి కెనాల్‌కు నీటి విడుదల చేసి సాగు చేసిన పంటలను కాపాడాలని రైతులు కోరారు.

ఎట్టకేలకు నీటి విడుదల : ఎట్టకేలకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి రెండు పంపుల ద్వారా కెసి కెనాల్‌కు సాయంత్రం అధికారులు 500 క్యూసెక్కుల నీటిని డుదల చేశారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కెసికి విడుదలవుతున్న నీరు

ఎపిఎం అనురాధను సన్మానిస్తున్న దృశ్యం

ఎపిఎం అనురాధకు ఘన సన్మానం

- అందరి కృషితోనే ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - పాములపాడు

ఐకెపి ఎపిఎం అనురాధ ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం పాములపాడు ఐకెపి కార్యాలయంలో ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, ఎంఎంఎస్ సభ్యులు, సీసీలు, వివోఏలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఏరియా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించి ప్రశంస పత్రం అందుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎపిఎం అనురాధ మాట్లాడుతూ అందరి కృషితోనే ప్రశంస పత్రం అందుకున్నానని చెప్పారు. అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు సౌభాగ్య, మనోహర్ రాజు, నాగమణి, కేశవరావు, కార్యాలయ సిబ్బంది ఆదిలక్ష్మి, వివోఏలు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్‌కు మైక్ సెట్ విరాళం

ప్రజాశక్తి - డోన్

డాక్టర్ సీతారామయ్య మూడో వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి, ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సూర్యకుమారి ఆర్థిక సౌజన్యంతో రూ. 15 వేలు విలువ చేసే అహుజా కంపెనీకి చెందిన మైక్ సెట్‌ను బుధవారం విరాళంగా అందించినట్లు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.షాలినిప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైక్ సెట్‌ను విరాళంగా అందించినందుకు సూర్య కుమారి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ సప్తశైల సుమిత్రరాజేష్, రాజాసుజాత, ముడియాల శైలజారెడ్డి, మర్రి సరళదేవి, సరోజ, శారదదేవి, అనంతలక్ష్మి, మంజుల, లీలావతి, మద్దమ్మ, విమలావతమ్మ, విజయలక్ష్మి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులకు మైక్ సెట్‌ను అందిస్తున్న సూర్యకుమారి

నాసిరకంగా 'విలేజ్ హెల్త్ క్లినిక్' పనులు

- స్లాబ్ వేశారు.. క్యూరింగ్ అంతంత మాత్రమే..
- పర్యవేక్షణ మరిచిన అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో చాలాకాలం నుండి పెండింగ్‌లో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ ఆరోగ్య కేంద్రం బిల్డింగ్‌కు ఈ మధ్యనే స్లాబ్ వేశారు. స్లాబ్‌కు కట్టలు వేసి ఫుల్‌గా నీళ్లతో నింపి ప్రతి రోజూ క్యూరింగ్ చెయ్యాలి. అప్పుడే స్లాబ్ బాగా క్యూర్ అయ్యి మన్నిక వస్తుంది. కానీ ఆలా కాకుండా కాంట్రాక్టర్, సచివాలయం అసిస్టెంట్ ఇంజినీర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పై కప్పు స్లాబ్ వేసినప్పటి నుండి అరకొరగా తడిసి తడవకుండా నీళ్లు పెట్టడం ద్వారా సరిగా క్యూరింగ్ కావడం లేదు. ఇలాంటి నాసిరకం పనుల వలన భవిష్యత్తులో బిల్డింగ్ సిమెంట్, కంకర పగుళ్ళు వచ్చి ఇనుప ఊసలు బయట పడి పై కప్పు చిన్న పాటి వర్షానికే కారుతుంది. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వృధా అవుతున్నాయి. అయితే స్లాబ్‌కు నీళ్లు పట్టడానికి సరైన సౌకర్యం లేదని, మెట్లు లేకపోవడంతో నిచ్చెన పైకి ఎక్కి బిందెలతో నీళ్లు పోయాలంటే కుదరదని, మోటర్ సౌకర్యం లేదని, పక్కింటి వాళ్ళతో ఒకసారి మోటర్ అడిగి నీళ్లు పట్టామని అక్కడ నీళ్లు పట్టడానికి ఉండే మనిషి చెబుతున్నాడు. స్లాబ్ వేసింది మొదలు నీళ్లు పడుతున్నారా లేదా అని పంచాయతీ రాజ్ అధికారులు గానీ, క్వాలిటీ కంట్రోల్ అధికారులు గానీ, కాంట్రాక్టర్, సచివాలయం ఇంజినీర్ పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ భవనాలు త్వరగా శిథిలావస్థకు చేరుకోవడానికి ఇలాంటి నాసిరకం పనులే నిదర్శనం. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుందని, కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

స్లాబ్‌కు నీళ్లు లేని దృశ్యం

మొక్కజొన్న పంటను ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని కరివేన, నల్లకాల్వ గ్రామాలలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి ఎండుముఖం పట్టిన మొక్కజొన్న పంట పొలాలను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రప్రాణి రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ ఈ-పంట నమోదు చేయించుకోవాలని, అప్పుడే ఉచిత పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాలు రైతులకు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రామ నాయకులు సురేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

దేశ రాజకీయాల్లో కోట్లకు ప్రత్యేక గుర్తింపు

- టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి దేశ రాజకీయాలలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న నేతగా నిలిచారని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉమ్మడి ఎపి మాజీ ముఖ్యమంత్రి, దివంగత కోట్ల విజయభాస్కరరెడ్డి జయంతి సందర్భంగా డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఎదుగుదలే సమాజ నిర్మాణానికి నాంది అని భావించి వారి ఎదుగుదలకు పెద్దాయన నిరంతరం కృషి చేశారన్నారు. నీతి నిజాయితీగా, మచ్చలేని నాయకుడిగా దేశ రాజకీయాలలో గుర్తింపు తెచ్చుకున్నారని, అటువంటి వ్యక్తి డోన్ నుండే ప్రాతినిధ్యం వహించడమనేది ఎంతో అదృష్టమన్నారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, టిడిపి జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, జిల్లా ఉపాధ్యక్షులు రాముడు, బిసి సెల్ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, మైనారిటీ కమిటీ నాయకులు బాబులాల్, రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, సర్పంచి రామిరెడ్డి, ఓంప్రకాష్, మల్లెంపల్లె ఎస్సీ సుంకన్న, డోన్ పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, జయరాముడు, గోవిందరెడ్డి, టైలర్ ఖాజా, మిన్నెల్ల, చనుగొండ్ల శ్రీరాములు, ఐటిడిపి హుస్సేన్ పీరా, నియోజకవర్గ కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వీరాంజనేయులు, ఉడుములపాడు నాగేంద్ర, డాన్ శీను, జగన్, చంద్ర, కేబుల్ మురళీ, కేబుల్ షాషా, దస్తగిరి, ఎస్సీ సెల్ కమిటీ నాయకులు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

రహదారి నాణ్యత పరిశీలిస్తున్న ప్రాజెక్టు డిఇ వెంకటసుబ్బయ్య

రూ.5 కోట్లతో రహదారుల నిర్మాణం : డిఇ

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నిధులు రూ. 5 కోట్లతో 5 చోట్ల రహదారుల నిర్మాణం చేసినట్లు డివిజనల్ ప్రాజెక్టు డీఈ వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలో రూ.1.3 కోట్లతో పూర్తయిన నేలంపాడు రహదారిని బుధవారం పరిశీలించారు. రహదారి నాణ్యతను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ నిధులతో 5 పనులకు రూ.5 కోట్లు వెచ్చించామని, ఎన్‌హెచ్ 40 నుంచి నేలంపాడు రహదారికి రూ.1.3 కోట్లు, కొండాపురంకు రూ.95 లక్షలు, కెఎ రహదారి నుంచి నందింపల్లె రహదారికి రూ.38 లక్షలు, సిఎం రహదారి నుంచి పెద్దకంబలూరుకు రూ. 80 లక్షలు, పీబీజీ నుంచి బీరవోలుకు రూ. 98.7 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఏఐబీ నిధులు రూ.4.8 కోట్లతో మండలంలోని చెంచుగూడెం వంతెన నిర్మాణం, పాంపల్లె రహదారి, వంతెన నిర్మాణానికి రూ. 5 కోట్లు ఖర్చు చేశామన్నారు. పీఎంజీవో నిధులు రూ. 9.5 కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ 9.5 కోట్లతో శిరువెళ్ల మండలం నుంచి చందలూరుకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు జడ్పిహెచ్ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రవిచంద్ర (55) బుధవారం తెల్లవారుజామున కర్నూల్‌లోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఉపాధ్యాయుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈయన సొంత గ్రామం పాములపాడు మండలం బానుముక్కల. అయితే కర్నూల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ఈయన 1996 డిఎస్సిలో ఉద్యోగాన్ని పొందాడు. 2017లో పాములపాడు జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరారు. నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయులకు అందరికీ స్నేహితుడిగా ఉంటూ అందరి అభిమానాన్ని పొందారు. ఈయన మరణ వార్త తెలిసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో ఉదయం ప్లేయర్ టైంలో శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాల హెచ్‌ఎం వెంకటసుబ్బమ్మ, తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయుడిని, స్నేహశీలిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎం.రవీంద్ర (ఫైల్)

సుధాకర్ గౌడ్‌కు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దాత సుధాకర్ గౌడ్‌కు సన్మానం

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం ఇచ్చిన పూర్వ విద్యార్థి సుధాకర్ గౌడ్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుభాన్, ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడారు. 77వ స్వాతంత్ర వేడుకల్లో సుధాకర్ గౌడ్ విరాళాన్ని అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో చదివి పాఠశాల అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థి సుధాకర్ గౌడ్ ఫోటో క్రీడాకారుడని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, పాఠశాల సిబ్బంది తోకల పీతామరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ దశ రీ సర్వే పనులు పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో చేపట్టిన రెండవ దశ రీ సర్వే పనుల ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, మండల తహశీల్దార్లను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీసర్వే, అసైన్మెంట్ భూములు, భూసేకరణ, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, ల్యాండ్ అండ్ సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ రీ సర్వే పనుల ప్రక్రియకు సంబంధించి 76 గ్రామాలకు గాను 23 గ్రామాలలో పూర్తయిందని, మిగిలిన 53 గ్రామాలలో ఈనెల 31లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ పుల్లయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి హరికృష్ణ, కలెక్టరేట్‌లోని సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకే సాగు నీరు

- వార బందీ ప్రకారం కెసికి నీటి విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కెసి కెనాల్, తెలుగు గంగ ఆయకట్ట పరిధిలో ఇది వరకే సాగు చేయబడుతున్న ఆరుతడి పంటలైన మొక్కజొన్న, పత్తి, కంది, సోయాబీన్ మొదలగు పంటలకు వార బంది ప్రకారం నీటిని విడుదల చేయనని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొందరపడి వరి సాగు చేసుకోకూడదని, ప్రస్తుతం కాల్వలో, విడుదల చేసిన నీటిని ఇది వరకు వేసుకున్న ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయకట్టు రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. కెసి కాలువకు మచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు.

జోరుగా ఉప ఎన్నికల ప్రచారం

- టిడిపి అభ్యర్థిని గెలిపించాలని అఖిల ప్రియ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని కోట కందుకూరు గ్రామ సర్పంచి ఉప ఎన్నికను టిడిపి, వైసిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇరు పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ టిడిపి బలపరిచిన అభ్యర్థి నాగ శ్రీనివాసులును గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు అభ్యర్థి నాగ శ్రీనివాసులు, తాలూకా టిడిపి నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్, హైకోర్టు న్యాయవాది గోగిరెడ్డి నరసింహారావులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జడ్పిటిసి చాంద్ బాషా, నాయకులు గొట్టం బై గారి జిలాని, శివారెడ్డి , రఘురామిరెడ్డి, పత్తి పాపిరెడ్డి, ఒబులంపల్లె గౌరు రామకృష్ణారెడ్డి, నాగాంజి తదితరులు పాల్గొన్నారు.

కోట కందుకూరులో పోలీసులు పహారా : కోట కందుకూరు గ్రామంలో ఈనెల 19న సర్పంచ్ ఉప ఎన్నిక జరగనుండడంతో పోలీసులు విస్తృతంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోకి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రూరల్ ఎస్ఐ నర్సింహులు, పట్టణ ఎస్ఐ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ గ్రామంలో ఏర్పాటు చేసినట్లు ఎస్ఐలు తెలిపారు.

సర్పంచి బరిలో ఐదుగురు : సర్పంచి బరిలో ఐదు మంది ఉన్నారు. ఆర్ల నాగ శ్రీనివాసులు, లక్ష్మీదేవి మధ్యన పోటీ నెలకొంది. ఎస్‌డిపిఐ తరఫున అబ్బాస్ రంగంలో ఉన్నారు. గ్రామంలో దాదాపు 3400 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1400 ఓట్లు ముస్లిం ఓటర్లు కావడం విశేషం. అలాగే బలిజలకు సంబంధించి 860 ఓట్లు ఉన్నట్లు తెలిసింది. ప్రచారానికి ఈ నెల 17వ తేదీ చివరి తేదీ కావడంతో అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

రహిమాన్‌పురంలో ఊపందుకున్న ఉపఎన్నిక ప్రచారం

బేతంచెర్ల : మండల పరిధిలోని రహిమాన్‌పురంలో జరుగుతున్న 5వ వార్డు మెంబర్ ఉప ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య గౌరవ సహాధ్యక్షులు కాశర్ల (త్రిబులెక్స్) చౌదరి కౌన్సిలర్లు రామాంజనేయులు రంగాపాలే స్థానిక నాయకులు వెంకటేశ్వర్ గౌడ్ టిడిపి బలపరిచిన పూల మద్దిలేటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఎస్సీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు, హెడ్ కొట్టాల మహేష్, యోగేంద్ర బాబు, బేతంచర్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బైలా నాయుడు, శ్రీధర్, పైనాటి అధ్యక్షుడు ప్రయాజ్, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి అఖిల ప్రియ

బేతంచెర్ల: ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

డిప్ పద్ధతిలో ఇంటి నివాస స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని చక్రం హోటల్ వెనక జగనన్న కాలనీలో నేషనల్ హైవే 147కె నిర్మాణ పనుల్లో స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులకు బుధవారం సాయంత్రం అదే కాలనీలో డిప్ పద్ధతిలో చీటీలు తీసి ఇంటి నివాస స్థలాన్ని కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి-నంద్యాల నేషనల్ హైవే 167కె నిర్మాణ పనుల్లో భాగంగా జగనన్న కాలనీలో ఇప్పటికే 131 మంది స్థలాలు కోల్పోయారని, కాలనీలో 24 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టారని తెలిపారు. వీరికి స్థలాలు కేటాయించడంతోపాటు నష్ట పరిహారం కూడా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇలాంటి పరిస్థితి రాకూడదని ఉద్దేశంతోనే ఈ లేఅవుట్ కొన్ని స్థలాలను రిజర్వ్ చేసి ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దాశర్ ఆసియా, కమిషనర్ శ్రీనివాస్ రావు, కోఆప్షన్ సభ్యుడు ఎం.ఏ.రషీద్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, పాణ్యం పార్వతి, ప్రకాష్ రావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, పువ్వాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రహరీ గోడలు సెల్ఫీ చాలెంజ్‌లో చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

జగనన్న సంక్షేమ పథకాలు పేదలకు వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్ నగర్ నందు 136వ రోజు వార్డు ఇంచార్జ్ టీవీ రమణ కౌన్సిలర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి గడప తిరుగుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, నరసింహరావు, తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి, ఆచారి, రాము, బాబు ,చిరు, సోమశేఖర్, శివ, గోరే, ముర్తుజా, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు** : ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే వైఎస్ఆర్‌సిపి జగనన్న ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అందులో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ ముంతల విజయభాస్కర్ రెడ్డి, రమణ, గోవిందు ఆధ్వర్యంలో బోయరేవులకు చెందిన నిరంజన్, సుంకన్న, నాగేంద్రుడు, వాదం వెంకటరమణ, రామ సుబ్బయ్యతో పాటు దాదాపుగా 50 కుటుంబాలు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నిరంజన్ మాట్లాడుతూ వైసిపి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ తిరుపంరెడ్డి, శ్రీను, అచ్చయ్య మండల అధికారులు ప్రజా ప్రతినిధులు మండల నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే వైఎస్ఆర్‌సిపి జగనన్న ప్రభుత్వ లక్ష్యమని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని అమ్మవారి శాల గౌరుపేటలో కౌన్సిలర్ జస్వంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలు అభివృద్ధిని చూసి జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో గూని నాగరాజు, తిరుమలేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, రామ నాయుడు, శేఖర్, వెంకటేశ్వర్లు, మధు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి

వెలుగోడు : బోయరేవుల గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైసిపిలో చేరుతున్న నాయకులు

బేతంచెర్ల : మాట్లాడుతున్న వైసిపి నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక తప్పులు ఎత్తి చూపిన ప్రజలపై కేసులు, వారిని భయభ్రాంతులకు గురిచేయడాలు తప్పా అభివృద్ధి శూన్యమని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టులు, చెరువులు, రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలు పరిశీలించగా అన్ని అధ్వాన స్థితిలో ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల ఆగిపోయిన ప్రహరీ గోడల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు-నేడు కార్యక్రమం అని కొన్ని కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పాఠశాలలను అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వంలో మహానంది మండలంలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. వాగుల వద్ద బ్రిడ్జిలు కూడా చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు ఉల్లి మధు, మహానంది క్షేత్రం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, అస్లాం భాష, క్రాంతి యాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాన్, ఎంపీడీవో వెంకటరమణ, ఎస్సై నాగార్జున బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిదో వార్డుకు ఉప ఎన్నికలు జరుగుతున్నందున పోలింగ్ కేంద్రం పరిశీలించామన్నారు. పాఠశాలలో నాడు-నేడు పనులు జరుగుతున్నందున బారికేడ్లు ఏర్పాటు చేసి పకడ్బందీగా పోలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 19న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం అదే రోజు ఫలితాలు వెలువడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తుకు భరోసా బుక్లెట్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

టిడిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రామతీర్థం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ మీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మీ భవిష్యత్తుకు భరోసా బుక్లెట్లను మాజీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాలుగు సంవత్సరాల పాలనలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంపాల రామకృష్ణారెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, టిడిపి మండల కార్యదర్శి ఖాదర్ భాషా, నాయకులు తలారి మద్దిలేటి, చల్లా మద్దిలేటి ,తలారి బాల నాయుడు, తలారి రామయ్య, తలారి మధు ప్రతాప్ నాయుడు, చెరుపల్లె మద్దిలేటి పలుకూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - చాగలమర్రి : హైదరాబాదులో ఈ నెల చివరి వారంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మహజన సోషలిస్ట్ పార్టీ ఆళ్లగడ్డ తాలూకా ఇన్చార్జి మేకల దస్తగిరి, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మారన్నలు కోరారు. విశ్వరూప సభ విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం చాగలమర్రి పట్టణంలోని పాత, కొత్త ఎస్సీ కాలనీలలో ర్యాలీ నిర్వహించారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉప మండల అధ్యక్షులు నాసారి ప్రసాద్, ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా మండలంలో పెద్ద సంఖ్యలో ఉచితంగా జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి కాకుండా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ట్రాన్స్కో ఏఈ కంబగిరి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీలకు, టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులకు మీటర్లను ఉచితంగా అందజేస్తామన్నారు. ఎంఈఓ శోభా వివేకవతి, పశు సంవర్ధక శాఖ అధికారి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎన్ఆర్ఈజీఎస్ తదితర శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. చివరగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి మండలంలోని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించే బాధ్యత అధికారులదేనన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సిపిఐ పోరుబాట

- లబ్ధిదారులతో ఎమ్మెల్యే శిల్పా ఇంటి ముందు ఆందోళన

- అర్హులైన వారికి స్థలం ఇస్తామని ఎమ్మెల్యే హామీ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బుధవారం పోరుబాట చేపట్టింది. నిరుపేదలు అప్లికేషన్లతో టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు మాట్లాడారు. నంద్యాల పట్టణంలో వాలంటీర్ల ద్వారా 13,500 మందిని ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించారని, కానీ వారికి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు, వక్ఫ్ బోర్డు స్థలాలు ఎవరు అధికారంలో ఉంటే వారు కబ్జా చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పేదలకు న్యాయం చేస్తామని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి సుబ్బ రాయుడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షులు భూమిని శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న దర్శించుకున్న ఆదోని ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను కర్నూలు జిల్లా ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద రెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా వీరు దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఆ తరువాత వారు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

జిఒ 107,108ను రద్దు చేయాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వైద్యవిద్యను అంగడిలో సరుకుగా మార్చి, వ్యాపారమయం చేయడానికి తీసుకువచ్చిన జిఒ 107, 108లను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతి సర్కిల్ వద్ద నిరసన ధర్నా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలాజీ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహిద్, వినోద్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక

ప్రజాశక్తి - బనగానపల్లె : కాంట్రాక్ట్ అధ్యాపకులకు 5 సంవత్సరాల నిబంధన తొలగించి అందరినీ రెగ్యులర్ చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవ కానుకను ఇచ్చారని గవర్నమెంట్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - బేతంచెర్ల : మండలంలోని గొర్లగుట్ట గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శ్రీ జయ జ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు, విద్యా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఇష్టంతో చదివితే అనుకున్న ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని పెద్దబోధనం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన రూ. 10 లక్షలతో గ్రామంలో రెండు చోట్ల సిమెంటు రహదారి పనులు చేపట్టినట్లు గ్రామ వైకాపా నాయకులు చిన్ననాయుడు తెలిపారు. గ్రామంలో బుధవారం వెంకటేశ్వర్రెడ్డి ఇంటి నుంచి సచివాలయం రహదారి వరకు రూ.5 లక్షలతో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో మరో రూ.5 లక్షలతో సిమెంటు రహదారి పనులు చేపట్టామని వివరించారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి : ఎఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి స్వప్నికా సూచించారు. బుధవారం గోస్పాడు మండలం నెహ్రూనగర్‌లో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్నినిర్వహించారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై ఆమె వివరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సుభాష్, ఆయుబ్ భాష, హరితేజ, రైతులు పాల్గొన్నారు.

సరస్వతి పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం

ప్రజాశక్తి - కొత్తపల్లి : కొత్తపల్లిలో ఉన్న శ్రీ సరస్వతి ప్రయివేట్ పాఠశాలకు పూర్వ విద్యార్థి ఆట వస్తువుల కోసం రూ.10 వేలు విరాళంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లయ్యకు అందజేశారు. బుధవారం కరస్పాండెంట్ మాట్లాడుతూ వీరాపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి గురువారెడ్డి హైదరాబాదులో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారని, గ్రామానికి వచ్చినప్పుడు పాఠశాల పరిసర ప్రాంతాలను, విద్యార్థులకు అవసరమయ్యే సౌకర్యాల గురించి చర్చించామని తెలిపారు. స్పందించిన ఆయన రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. గతంలో 2019లో రూ.15 వేల విలువగల ఆట వస్తువులు అందజేశారని చెప్పారు. పూర్వ విద్యార్థి చేసిన ఆర్థిక సహాయానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు ఆర్యవైశ్య నాయకులు సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిని బుధవారం సన్మానించారు. కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయితీలోని 6వ వార్డుకు పోటీ చేసిన కాల్వ నాగేశ్వరరావు సతీమణి కాల్వ శ్రీవాణి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు కాల్వ నాగేశ్వరావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిని, వారి సతీమణి బీసీ ఇందిరాను, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పెండేకంటి సుబ్రహ్మణ్యం, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఉస్మాన్ బాషా

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు మార్కెట్ యార్డ్ కమిటీ నూతన డైరెక్టర్‌గా లక్ష్మాపురం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ బాషా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తారని చెప్పారు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన తనకు మార్కెట్ యార్డు డైరెక్టర్గా నియమించినందుకు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పగిడ్యాల మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, జెసిఎస్ పట్టణ కన్వీనర్ అబుబక్కర్, నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బార్‌లకు కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : వైసిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన జేసీఎస్, సచివాలయ, మండల కన్వీనర్ల సమావేశంలో మాట్లాడారు. మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరం ఇప్పటినుంచే కష్టపడి పని చేసి పార్టీని అధికారంలోకి తెచ్చుకునే బాధ్యతగా ప్రతి కన్వీనర్ తీసుకోవాలన్నారు. ఆరోగ్య బీమా నమోదు కార్యక్రమాన్ని రేపటి నుండి మీ పరిధిలోని గృహ సారధుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సచివాలయ కన్వీనర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపిలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే బాధ్యత కన్వీనర్లదే

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత గ్రామ సచివాలయ కన్వీనర్లదేనని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పొదుపు భవనం లో నియోజకవర్గ గ్రామ సచివాలయ కన్వీనర్ల సమీక్ష సమావేశం వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, బనగానపల్లె ఎమ్మెల్యేగా తిరిగి కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. టిడిపి నాయకులు సెల్ఫీరాజాలుగా మారిపోయారని విమర్శించారు. బనగానపల్లె పట్టణంలో నేటి ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి రూ. 8 కోట్లతో ఫోర్ వే లైన్లు ఏర్పాటు చేశామన్నారు. యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారన్నారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, అత్తార్ జాహిద్ హుస్సేన్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, కోయిలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండల సచివాలయ కన్వీనర్లు లాయర్ మధుసూదన్ రెడ్డి, తల్లం సుబ్రహ్మణ్యం, దారెడ్డి సుధాకర్ రెడ్డి, మొలక రాజారెడ్డి, పట్టణ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, బనగానపల్లె మండల జడ్పిటిసి సుబ్బలక్ష్మమ్మ, ఎంపీపీ మానసవీణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ, వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No.268/2022 IN 262/ 2017

షేక్ అబ్దుల్ రహిమాన్. ...డి.హెచ్.ఆర్

వర్సెస్

కొప్పర్తి మల్లారెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి, కొత్తపల్లె గ్రామం, నంద్యాల మండలం, మరియు జిల్లా. ...జె.డి.ఆర్

నోటీసు ఆర్డర్ 21 రూల్ 22 సి.పి.సి

పై అమలు అర్జీలో తీర్పు ఆధారంగా తనకు రిజిస్టర్ చేయించి ఇవ్వవలెనని E.P. షెడ్యూల్ ఆస్తిని రిజిస్టర్ చేయించుకొనుటకు కోర్టులో అమలు అర్జీ దాఖలు చేసి ఉన్నారు. అందులో మీకు నోటీసు ఎన్ని మార్లు పంపిన మీకు ముట్టనందున పై కోర్టువారు పై కేసు మీ హాజరు కొరకై 29 -8 -2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. పై అమలు అర్జీ సంబంధించి, మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా యెడల 29- 8 -2023 వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై కోర్టు వారు మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 29- 8 -2023

అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు,
వాదిపరం అడ్వకేట్
నంద్యాల జిల్లా.
సెల్ నెంబర్ 9440290132.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

IN O.S. NO.561/2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(Previously Called as ఆంధ్ర బ్యాంక్ NOW యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)
S. R. K. D. Branch నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా.
rip by its Branch maneger. ...వాది

వర్సెస్

1.కొట్టాల లోకేష్ తండ్రి సూరన్న హిందూ వయసు 56 సం॥, ప్రొప్రేటర్ ఆఫ్ కె.లోకేష్ క్లాత్ అండ్ ట్రేడర్స్, హౌస్ నంబర్,22/186, కోట స్ట్రీట్, నియర్ కాళి కమ్మ టెంపుల్, నంద్యాల టౌన్ & జిల్లా
2.కొట్టాల లక్ష్మీదేవి భర్త లోకేష్, హిందూ వయసు 50 సం॥, హౌస్ నంబర్, 22/186, కోట స్ట్రీట్, నియర్ కాళి కమ్మ టెంపుల్, నంద్యాల టౌన్ & జిల్లా.

...ప్రతివాదులు

1 & 2వ ప్రతివాదులు కి సమన్లు

పై దావా నందు వాది ప్రతివాదుల పై దావ దాఖలుచేసి ఉంది. బ్యాంకు అప్పు బాపతి గాను డబ్బులు మొత్తం రాగోరి.1&2 ప్రతిపాదు లు అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు తేదీ.31-8-2023 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పరోక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయ డమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది.31-8-2023

ఇట్లు
T. యమున ,
వాది పరం అడ్వకేట్
నంద్యాల.